# ★ ఇద్దరు మందమతులు ★

గార్డు విజిల్ ఊదాడు. ఆయన ఆజ్ఞను శిరసావహించటానికి తయారుగావున్నట్లు, రైలు యింజను 'కూ' అని కూతవేసి, "బుస్సు" మని నిట్టూరుస్తూ, పెద్దవూపిరి వదిలింది.

రైలు బయలుదేరబోతూందని గ్రహించి, పరుగెత్తుకుంటూవచ్చిన పాతికేళ్ల ముస్లిం యువకుడు, ముందుగా కనిపించిన మూడోతరగతి 'కంపార్ట్‌మెంటు'ను అందుకున్నాడు. చేతనున్న చిన్నపెట్టెను కిటికీగుండా ముందువేసి, తర్వాత లోపలికొచ్చాడు.

ఆ కేరేజీలో ఎక్కడా చోటు ఖాళీలేదు. చాలా జనంవున్నారు. ఆఖరికి వున్నవారుగూడా నిలవటానికి చోటులేక, ఒకరిని ఒకరు తోసుకుంటున్నారు.

రెండు నిమిషాలపాటు ఆ దృశ్యాన్నిచూసి, అంత రద్దీలో తను ప్రయాణం చేయవలసి వచ్చినందుకు తన తలరాతను నిందించుకున్నాడు. ఆ సమయంలో, ఆ కొనలోవున్న కిటికీవద్ద కొంత ఖాళీ చోటు వుండడం అతనికి కనిపించింది. తన చేతిపెట్టె తీసుకొని అక్కడికి కెళ్ళి చూశాడు.

ఒక మనిషికి చాలినంత చోటును ఒకమూట ఆక్రమించుకొని వుంది. నిమిషంపాటు ఆలోచించినతర్వాత ఆ మూటను ఎత్తి క్రిందపెట్టి, ఆ చోటులో కూర్చున్నాడు ముస్లిం యువకుడు.

ఇది గమనించిన ప్రక్కమనిషి—"సాబ్! ఈ చోటులో కూర్చున్న ఒకాయన, నన్ను చూస్తూఉండమని చెప్పి బయటికెళ్లాడు. ఇప్పుడే వచ్చేస్తాడనుకుంటాను." అన్నాడు, ముస్లిం యువకుడితో.

సి. డి. యస్. రామయ్య

"ఒస్తే, రానీ—ఎవరు వద్దన్నారు?—" కాస్త కఠినంగానే అన్నాడు ముస్లిం యువడు.

"అదిగాడు...ఆయన కూర్చున్న చోటులో......"అని ప్రక్కమనిషి అంటుండగానే, ముస్లిం యువకుడు అడ్డుపడ్డాడు!

"నువ్వవూరుకోవయ్యా! ఆయన కూర్చున్న చోటని, ఇక్కడేమైనా వ్రాసివుందేమిటి?—ఇంతకీ, ఆయన కూర్చున్న చోటును చూస్తూవుండటానికి, నువ్వేం ఆయన నౌఖరువా?—ఆయనవస్తే నేను మాట్లాడుకుంటాలే"అని మండిపడ్డం గుర్తించిన ప్రక్కమనిషి "సరేలే!— కాస్త తగ్గవయ్యా!—నేను చెప్పవలసింది చెప్పాను. ఆ తర్వాత నీ యిష్టం" అంటూ చేతిలోని పత్రిక మీదకు చూపులు త్రిప్పుకున్నాడు!

ఇంతలో అక్కడికి వచ్చిన ఒక ఆసామి ఆముస్లిం యువకుడ్ని చూసి" "మిష్టర్! కాస్త లేస్తారా!"అన్నాడు నెమ్మదిగా. అప్పటికి రైలు బయలుదేరి వెళ్లుతోంది.

ఆ ముస్లిం యువకుడు ఒక్కసారి ఆయనముఖంలోకి చూసి, సన్నగా నవ్వి, "ఎందుకు లేవాలి?"అన్నాడు.

"ఇది నే కూర్చున్న చోటు—నువ్వెలా కూర్చుంటావ్?"

"ఇది నీ సీటని ఎక్కడా రాసిపెట్టలేదుగాని వెళ్ళవయ్యా!"

"రాసిపెట్టాలేమిటి?—నానంచీ వుంచిపోయానుగా!"

"ఉంచిపోతే?— నీ చోటని గుర్తేమిటి?"

"నా చోటులో కూర్చున్నది గాకుండా, బెదిరిస్తావేమిటి?"

"మళ్లీ నీచోటన్నావంటే, నాకు చెడ్డకోపమొస్తుంది సుమా!—నీ చోటని తెలిసినవాడివి, నీ పేరూ వూరూ మొదలైనవి రాసినచీటీ యిక్కడ అంటించిపోడానికి తెలియకపోయిందీ?—ఓహో!—ఉన్న మనుషులు దద్దమ్మలైతే, ఈ కేరేజీ గూడా నీదే అంటావుగాబోలు!—నీ పప్పులేం వుడకవు నా దగ్గర!" అని హేళనగా అన్నాడు ముస్లింయువకుడు. అతడి మాటలకి ఆ ఆసామికి చెడ్డకోప మొచ్చినా, పోట్లాట అంటేభయం

## నీటి మేడ

కూడా బాగుపడింది గనుక నువ్వు కూడా సంతోషించవలసిందే.' అన్నాడు నాయకరు.

'బలేవాడివి బాబూ! నీటితో మేడకట్టేవు!' అని మెచ్చుకున్నాడు సత్తారు. ★

"ఏయ్ రిక్షా"

"అయ్యా"

"బజారులో హోటల్‌కి ఏం తీసుకుంటావు?"

"వెళ్లడానికి మూడణాలండి తిరిగి తీస్కురావడానికి అరణా లండి"

—యస్.వి. సుబ్బారావు, ఏలూరు.

"అక్బరుకాలంలో ఒకసారి పెద్దతుపాను వచ్చింది. పెద్దపెద్ద బంగళాలు కూలిపోయ్యాయి. తాజ్ మహల్ మాత్రం కూలి పోలేదు. కారణం?"

"అది పాలరాతితో కట్ట బడింది కాబట్టి"

—యస్. నరసింహారావు, హైదరాబాదు.

గాబోలు, కాస్త కఠినంగా—"ఏమిటోయ్, లేస్తావా! లేవవా?" అన్నాడు.

ముస్లిం యువకుడు మళ్లీ నవ్వుతూ, హాయిగా కాళ్లు చాచుకొని కూర్చున్నాడు! "నేను లేవక పోతే యేం చేస్తావేం?—పోవయ్యా, నీలాంటి మనుషుల్ని తొంభైఆరు మందిని చూశాను గానీ, నువ్వు చేయదలిచిందేదో చేసుకో!" అన్నాడు.

ఆఖరికి యేమీ చేయడానికి తోచక ఆసామీ ఆ ముస్లిం యువకుని ఒళ్లో కూచోడానికి ప్రయత్నించాడు. అతడు తోసివేశాడు ఆఖరికి తన ప్రయత్నం సాధించుకో లేక పెద్దమనిషి "ఒరేయ్, నెల్లూరు రానీయ్!—నిన్నేం చేస్తానో చూడు. అక్కడ నాతమ్ముడు స్టేషనుమాష్టరుగా వున్నాడు. వాడికి నీసంగతి చెప్పి, నిన్ను పోలీసుల కప్పగించక పోతే..." అంటూ మండిపడ సాగాడు.

ఆయనమాటల్ని విని, ఆ ముస్లిం యువకుడు ముఖం చేటంత చేసుకుని గట్టిగా నవ్వాడు. నిమిషంతర్వాత నవ్వును ఆపుకుని "భలేవాడవయ్యా నువ్వు!—ఇది నెల్లూరు వెళ్లదు!—ఇది 'బొంబే మెయిలు!'— 'కలకత్తా మెయిలు' ఎక్కడానికి బదులు, ఈ బండి యెక్కావెందుకూ?" అన్నాడు

ఆసామీ ముఖం పాలిపోయింది: "అయ్యో, రామా!—నాకు ముందే తెలియకపోయిందే!—ఖర్మ; ఖర్మ!" అంటూ నుదురు కొట్టుకున్నాడు.

వీరి సంభాషణ అంతా వింటూ వచ్చిన నేను, ముస్లింయువకుణ్ని చూసి, "భాయ్‌సాహెబ్!—మీ రెక్కడికి పోదలచుకున్నారు?" అని అడిగాను.

"బొంబే!" అని జవాబిచ్చాడతడు.

"అయితే, ఈబండి బొంబాయి మెయిలనుకుని, ప్రయాణమయావన్నమాట!"

"అవును; ఏం?"

"ఈబండి ఆయనగారనుకున్నట్టు కలకత్తామెయిలూ గాదు; నువ్వు అనుకున్నట్టు బొంబే మెయిలూ కాదు! ఇది బెంగుళూరు మెయిలు! తెలుసా!—ఇది బొంబాయి వెళ్లదు!" అన్నాను, గొల్లున వస్తున్న నవ్వును అణచుకుంటూ.

నామాటలు విన్నతర్వాత, ఆ ముస్లిం యువకుడిముఖం - ఆముదం తాగినట్టు, తయారయింది.

"అరె, అల్లా!—బొంబాయికి టిక్కెట్టు కొనుక్కుని ఈబండిలో వెళ్ళడం యెందుకు? — తర్వాతి స్టేషన్‌లో దిగేస్తాను!" అంటూ, ముఖం దించేసుకున్నాడు. అతడు పరిహసించిన ఆసామీముఖాన్ని మళ్లీ చూడడానికి, అతడికే చాలా సిగ్గేసిందిగాబోలు!

అవును మరి? ఎలా చూస్తాడు?

ఇంతలో మరోస్టేషను చేరింది బండి!

సీటుకోసం పోట్లాడుకున్న ఆ యిద్దరు ఘరానావ్యక్తులూ—మందమతులూ—ఒకరివెనుక ఒకరు ఆ స్టేషన్‌లోదిగారు మాబండి వెళ్లేంతవరకూ, ఆ యిద్దరు మందమతులూ మాకేసివైపు తిరిగి చూడనైనా, చూడలేదంటే నమ్మండి! ★

